అక్టోబర్ 17, అడ్డురోడ్డు, విశాఖ జిల్లా

# రెవ.బిజెవి సేవలు అజరామరం!

# తొలి జ్ఞాపకార్థ కూటమిలా సాగిన జ్ఞాపకార్థ కూటమి!



ప్రభువు నందు నిద్రించిన రెవ. బి జె వి ప్రసాద్ సేవా పరిచర్యలను తెలియని క్రైస్తవ నాయకులు విశాఖ జిల్లాలో బహు అరుదు. ఇక ఆయన ఉన్న అడ్డురోడ్డు పరిసర ప్రాంతాలైన తుని, యలమంచిలి, అనకాపల్లి, నర్సీపట్నం తదితర ప్రాంతాల సేవకులకు ఆయన సుపరిచితులు. ఫెలోషిప్ అధ్యక్షులుగా నిక్కచ్చిగా ఉంటూ అందరూ సేవలో అలానే ఉండాలని ఆశించేవారు మా 'బిజెవి' అని ఆయన్ని గుర్తుచేసుకొంటుంటారు సేవకులు.. విశ్వాసులు కూడాను.

ఫెలోషిప్‌లకు దన్నుగానేగాక ఎందరో విశ్వాసుల కుటుంబాలు బలపడేందుకు తనవంతు కృషిచేసే వారు రెవ.బిజెవి. విశ్వాసుల బాగోగులకై ఆయన ఎనలేని కృషిసల్పేవారు. అందుకు తన అవసరముందంటే చాలు ఆయనే ఆ యా కార్యాలను ముందుండి జరిగించేవారు. అందుకోసం అవసరమైతే సంతకాలు



శ్రీమతి అమ్మాజమ్మ

సహితం చేసేవారు. అలా సంఘస్తుల్ని ప్రేమించే మరో నాయకున్ని చూడలేము అని పరిసర ప్రాంత విశ్వాసులు ఆయన గురించి చెప్పుకొంటుంటారు. ఆయన తమకు చేసిన మేలు గుర్తొచ్చినప్పుడల్లా వారు దు:ఖాక్రాంతులైపోతుంటారు. ఇంతలా అందరి అభిమానాన్ని సంపాదించిన రెవ.బిజెవి ప్రసాద్ సేవలను ఇప్పుడాయన కుమారుడు డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ ముందుకు తీసుకెళ్తున్నారు. తండ్రిని మించిన సేవ చేయాలని ఆయన గురించి వారినెరిగిన వారు భావిస్తున్నారు.

నాడు జరిగిన కూటమిలో ఆయన్ని గురించి ఒక్కొక్కరు చెబుతుంటే సమయం చాలలేదు. ఇది తొలికూటమా అన్నట్లుందని అందరూ భావించారు. ప్రతియేటా జరిగే బిజెవి జ్ఞాపకార్థ కూటమి 'సువార్త కూటమి' గా పిలువబడుతోంది. అందుక్కారణం –



ఎల్ ఎం పి ఎస్ కుమార్

ఆయన కుమారుడైన డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ ఆలోచనే. మన 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు బిజెవిని మరువలేరు. అందుకు రుజువుగా "క్రైస్తవనాడు – సంచలనం" పుస్తకాల పరంపరలో తొలి పుస్తకంలోనే రెవ.బిజెవి ప్రసాద్ సేవలను గురించి తెలిపారు. ప్రతీయేటా ఈ కూటమిలో బ్రదర్ వైకెయార్ పాల్గొంటారు.. తనకున్న జ్ఞాపకాలను.. బిజెవి చేసిన కార్యాలను వీలునుబట్టి అందరితో పంచుకొంటుంటారు. కూటమిలో మాట్లాడిన వారిలో రెవ.బిజెవి ప్రసాద్ కుటుంబీకులకు పరిచయస్తులైన ఎల్.ఎం.పి.ఎస్.కుమార్ కార్యక్రమాన్ని నడిపించారు. ఈయన బిజెవి కి ముఖ్య స్నేహితులు కూడాను. రెవ.మోజెస్, యలమంచిలికి చెందిన ఎస్‌బిఐ రిటైర్డ్ ఎంప్లాయి మరియు సేవకులైన రెవ.పాల్ రెడ్డి తదితరులు కూడా బిజెవితో తమకున్న అనుబంధాన్ని




డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్

పంచుకున్నారు. ముగింపులో డా.బి. డేవిడ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు. తండ్రిని తలచుకున్నప్పుడల్లా ఆయన కళ్లు చెమర్చుట.. ఆయన తండ్రియెడల ఆయన కున్న ప్రేమను చెప్పకనే చెబుతుంది. ఇంతగొప్ప పరిచర్యను, సేవకులను తనకు పరిచయం చేసి, వారితోబాటు సేవలో ముందుకు సాగే 'భాగ్యాన్ని' తన తండ్రి తనకు కల్పించారని డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ ఎల్లప్పుడు చెబుతుంటారు. తానిలా సేవలో ముందుకెళ్లడానికి తండ్రి ధీరోదాత్తమైన సేవ.. తల్లి అమ్మాజీ కన్నీటి ప్రార్థనే అని అందరికీ చెప్పుట ఆయన సేవాభారాన్ని తెలుపుతుందన్న సాక్ష్యాన్ని డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ కలిగున్నారు.

---

(మొదటి పేజీ తరువాయి...)




ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము. ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు;

ఆయన మార్గములెంతో అగమ్యములు. వ

అన్నది నిజమని బైబిలు చదివి గ్రహిస్తూ ధ్యానించు వారికి ఇట్టే అవగతమౌతుంది. అందువల్ల వారు దేవున్ని నిరంతరం ఎరుగుటలో సంతోషానందాలను అనుభవించగలరు. దైవత్వం ఎరుగుతూ తాదాత్మ్యం చెందగలరు. దేవున్ని ఎరుగుతున్న కొలదీ ఈ లోకంలో శాంతి సమాధానాలతో జీవించగలరు. ఈ లోకాన్ని వీడిన క్షణమే దైవ ప్రాసాదితమైన పరలోకాన్ని కైవసం చేసుకోగలరు. ఇది బైబిలు ద్వారా దేవుడు లోకానికి ఇచ్చిన భరోసా.

మరణాంతరం అనగా బైబిలు ప్రకారం నిద్రించిన తర్వాత పరలోకంలో మన ఆత్మను చేర్చుకొనుటకు సకల సదుపాయాల్ని ఈ లోకంలో చేసిన దేవునికి మనమంటే ఎంతప్రేమ! దాని వర్ణింపశక్యము కాదు. ఆ దైవ ప్రేమను ఎవరూ సంపూర్ణంగా వర్ణించలేరు.. వివరించలేరు.. చేతల్లో చూపుటైతే అసాధ్యమే. తాను ప్రేమించిన వారికోసం తనకున్నవి పోగొట్టుకొనుటకు ఇష్టపడుటే ప్రేమని ప్రేమకే భాష్యం చెప్పొచ్చు. ప్రేమను మాటల్లో ఎవరూ చెప్పజాలరు. చేతల్లో చూపేది ప్రేమ. అట్టి ప్రేమను సుమారు 2000 సంవత్సరాలకు పూర్వం జన్మించిన యేసుక్రీస్తు కన్పరచినట్లు బైబిలు ఘంటాపథంగా చెబుతుంది. ఆయన్ని నమ్మినవారే గాక నమ్మనివారు కూడా అనేకసార్లు తమ మాటల్లోను, చేతల్లోను యేసుక్రీస్తుని తలంచుకొనుట పరిపాటిగా చూస్తుంటాం. అనేకసార్లు లోకంలో గల ఎందరో ఆయన చేసిన కార్యాలను ఉటంకిస్తూండుటా మనమెరిగిందే. అలా యేసుక్రీస్తును గూర్చి లోకమంతా ఏదో విధంగా.. ఏదోరూపాన విశ్వవ్యాప్తంగా ప్రతిదినం తలుస్తుంటారు.

బైబిలు 'దేవుని వాక్యమే' సత్యమంటుంది. సత్యమంటే నిజం కాదన్నది బైబిలు చెప్పిన భాష్యం. దేవుడు లోకంలో గల అందరికి తండ్రన్నదీ బైబిలు మాటే. దేవుడు సత్యవంతుడని బైబిలు చెప్పుటను బట్టి క్రైస్తవులమైన మనం దేవుని సత్యవంతుడని నమ్ముతున్నాం. యేసు దేవుని వాక్యమనీ బైబిలు బయల్పరచింది. అనగా వాక్యమే సత్యము, సత్యమే వాక్యము. కాబట్టి వాక్యమైన యేసుక్రీస్తు సత్యవంతుడైన దేవుని సుతుడని మనకు తెలుసు. దాన్నే అనేకులకు ప్రకటిస్తున్నాం. దైవ సుతుడైన యేసే సత్యవంతుడు మరియు తన తండ్రియైన దేవున్ని ఈ లోకాన అప్పటి తరం వారికి తన శరీరంలో కన్పరచారన్నది బైబిలు సాక్ష్యం. మానవ శరీరమే దేవునికి ఆలయమన్న నిజాన్ని నాడున్న వారికి నిర్ద్వందంగా ప్రకటించిన యేసుక్రీస్తు సత్యదేవుడు. సత్యమైన వాక్యము ఆయనే. మనుష్యులకు అసాధ్యమనిపించే రీతిన జీవనం సాగించి, లోకపాపాల కొరకు మరణించి, మరణాన్ని జయించి తిరిగిలేచిన యేసే 'సత్యదేవుడు'.

**మరణమును చూడక బ్రతుకు నరుడెవడు? ★**

చూచారా! దేవుని మాట ఎంత కచ్చితంగా ఉందో. మనుష్యులు ఏదైనా సాధించగలరేమో గాని మరణాన్ని జయించుట అసాధ్యం. అట్టి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి దైవత్వం యొక్క పరిపూర్ణతను నాడున్న అనేకులకు కన్పరచిన యేసు 'సత్యదేవుడు'.. 'నిత్య దేవుడు'.

**ఘనత వహించిన వాడైనను మనుష్యుడు నిలువజాలడు. ★**

దేవుని మరో మాట చదివారుగా! ఈ లోకంలో ఎవరెంత గొప్పగా లేక మరే విధంగానైనా ఘనత కలిగి జీవించిన వారైనా మరణించక తప్పదు. మరణాంతరం సమాధికో, కాల్చుటకో అప్పగించబడాల్సినవే మన దేహాలు. మరణం తరువాత మరో లోకముందని, అందు మనందరికి తండ్రియైన దేవుడు ఉన్నారని, ఆయన 'నరులారా తిరిగి రండని' మనల్ని పిలుస్తున్నారని తెలిపే సత్య వాక్యము బైబిల్లో సంపూర్ణం చదివి గ్రహించి ధ్యానించుట అందరికి అవసరం. అదే దేవుని చెంతకు మనల్ని చేర్చే మార్గము.

# సమాధుల దొడ్డికై ర్యాలీ

ర్యాలీలో మాట్లాడుతున్న వాల్తేర్ సెమెట్రీ అధ్యక్షులు రెవ.జార్జి చీడి




**విశాఖపట్నం :** కొత్త సమాధుల దొడ్డికై స్థలం కోసం వాల్తేర్ సెమెట్రీ అధ్యక్షులు రెవ.జార్జి చీడి ఆధ్వర్యంలో బిషప్ ఎం.ఎ.పాల్ నాయకత్వాన వందలాదిమంది పాస్టర్లు, విశ్వాసులు, పెద్దలు ర్యాలీగా వెళ్లి మెమొరాండం సమర్పించారు. ర్యాలీలో వాల్తేర్ సెమెట్రీ సెక్రటరీ రెవ.జి.జాన్ పీటర్, పాస్టర్ శివశంకర్ లాజరస్, భీమిలి ప్రాంతానికి చెందిన ఆలివర్ రాయ్, గాజువాక ప్రాంతానికి చెందిన రెవ.అద్దేపల్లి రవిబాబు, సిటీకి సంబంధించిన రెవ.జార్జిబాబు, రెవ.అనిల్‌పాల్ తదితరులు పాల్గొన్నారు. రెండో శనివారం అవడంవల్ల ముఖ్యమైన అధికారులు లేనప్పటికీ కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులోనున్న అధికారికి వారు మెమొరాండం సమర్పించామని చెబుతున్నారు.



దానికి స్పందించిన అధికారులు ఈ విషయంలో ప్రభుత్వం అన్నివిధాల తగిన చర్యలు తీసుకొంటుందన్నారు. మీ ఫైలు ఆల్‌రెడీ పరిశీలనలో ఉందన్నారని, సోమవారం నాటికి ఏ విషయమో తెలుస్తుందన్నారట! ప్రభుత్వం లో తమ స్థల విషయమై ఏం జరుగుతుందో పూర్తిగా తెలుసుకోకుండా.. అదీ శెలవుదినమైన రెండో శనివారం ర్యాలీ తీయుటను కొందరు పాస్టర్లు, విశ్వాసులు తప్పుపడుతున్నారు. ఈ ర్యాలీకి వెనుక రాజకీయంగా లబ్ధిపొందాలన్నవారున్నారని వినికిడి. ఓ పద్ధతిలో క్రైస్తవ సమాజానికి సేవలందిస్తున్న వాల్తేర్ సెమెట్రీ బోర్డు వారు అలా రాజకీయాలు నడిపే వారిని కాస్త దూరంగా పెట్టకుంటే వారిన్నాళ్లూ చేసిన సేవ గుర్తింపులేకుండా పోవచ్చని పలువురు కోరుతున్నారు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





# అభద్రత!

నేటి సమాజంలో అత్యధిక శాతం వారిని పట్టి పీడిస్తున్నది 'అభద్రత' అంటే కాదనుట బహుకష్టం. భార్యభర్తల మధ్య, ఎదిగిన బిడ్డలు తల్లిదండ్రుల మధ్య, చదువుల్లో ఇలా ఒకటనేదేమిటి అన్నింట్లోనూ కన్పడుతుంది 'అభద్రత'. దాన్ని అధిగమించాలంటే 'సాధించగలం' అన్న బలమైన నమ్మకం ఉండాలి. ఆధ్యాత్మికులకైతే దేవుడు తోడున్నాడన్నదే భద్రతనిస్తుంది. బహుబలీయంగా జీవితాన్ని నడుపుతుంది. భద్రతలోగల మాధుర్యాన్ని అనుభవింపజేస్తుంది. రేపు ఎలా? అన్న ఆలోచనే రానీయదు. నిన్నటి కంటే నేడు నా జీవితాన దేవుడెట్టి కార్యాలను చేసారో అన్నది చూచుకొనేట్లు చేస్తుంది. తద్వారా దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లింపజేస్తుంది. కనబడని దేవుని యెడల అట్టి కృతజ్ఞతలు కలవారు కనబడే మనుష్యుల యెడలా అట్టి మనసే కలిగుంటారు. అలాంటి వారే సమాజాన్ని ప్రభావితం చేయగలరు. ఆదర్శప్రాయులుగా జీవించగలరు. ఇతరులకు మాదిరికరంగా ఉంటారు. క్రీస్తునంగీకరించిన మనకైతే దేవుడు నిరంతరం బైబిలు ద్వారా 'భద్రత' కలిగిస్తూనే ఉన్నారు. బైబిల్లో గల వాక్యాలే మనకు ఆరోగ్యాన్నిస్తూ ఆశీర్వాదాన్ని తెస్తుంటాయి. మనకోసం దైవకుమారుడైన యేసే దేవునికి విజ్ఞాపన చేస్తుంటారని బైబిల్లో చెప్పబడింది. అంతకు మించిన 'భద్రత' మనకెవరివ్వగలరు? ఆలోచించాలి! రేపటి గూర్చిన చింత మనకొద్దు అన్న మన ప్రభవైన యేసుక్రీస్తు వారే మనకు 'భద్రత' కల్గిస్తుండగా మనలో అనేకులకు 'అభద్రత' ఏల? అభద్రతగా ఉంటూ రేపటిని గురించి చింతిస్తూ, ధనముంటే చాలు రేపటికి మనకు భద్రతుంటుందని నమ్మినవారు, ధనం కోసం సేవను 'వ్యాపారంలా' మార్చేవారు క్రైస్తవులు కాజాలరు. ఇది బైబిల్లో పట్టున్నవారి అభిప్రాయం.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



### మరణాంతరం..? ఇక లేరు! వెళ్లి 'పోయారు' ?!

మరణిస్తేనా... ఏముంది, ఎవరి ఆచారాలనుబట్టి వారు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఏడ్చేవారు కొందరు. బాధపడేవారు మరికొందరు. ఓదార్చేవారు ఇంకొందరు. లోలోపల తిట్టుకొనేవారూ ఉండొచ్చు. సమయం గడుస్తున్న కొలది మరణించినవారి శరీరం (శవం) మట్టికి దగ్గరవుతుంది. క్రమంగా మట్టిలో కలిసిపోతుంది. ఎటువంటి ఆచార కార్యక్రమాలు నిర్వహించినా మరణించినవారు చేరేది మట్టిలోకే. ఆపై వారి సన్నిహితుల్లో కొంతకాలం బాధ, వేదన. కాలం గడుస్తున్నకొలది జ్ఞాపకార్థ కూడికలు, వర్ధంతులు ఇలా చాలానే ఉన్నాయి. మరణించినవారు ఈ భూమ్మీదలేకపోయినా వారి జ్ఞాపకాలు మాత్రం చాలామందిలో పదిలంగానే ఉంటాయి. సందర్భానుసారంగా గుర్తుకొస్తూనే ఉంటారు.

<u>ఇక్కడో చిన్న ప్రశ్న :</u> మరణించినవారు ఈ లోకంలో తమ జీవితాన్ని ముగించారని అర్థమౌతుంది. ఆ సందర్భాన మాట్లాడే మాటల్లో చనిపోయివారిని గూర్చి వెళ్లి 'పోయారు' అనుట మనం వింటుంటాం. సరే, మంచిదే! వారు ఇక్కడ మరణించారు. మరి ఎక్కడికి 'పోయారు?'

పై ప్రశ్నకు జవాబు ఒక్కొక్కరు ఒక్కోలా చెబుతుంటారు. అందు ఇది ఎక్కువగా ఉంటుంది.

ఏమో! తెలియదండి..

మరి, వెళ్లిపోయారు అంటున్నారుగదా ఎక్కడికి వెళ్లారు అనడిగితే ఏమో తెలియదండి అంటారేంటి అని అవకాశాన్నిబట్టి ప్రశ్నిస్తే... అందరూ సాధారణంగా అలానే అంటారు గదా. అందుకే మేమూ అనేసామంటారు. ఇంకా అవన్నీ మాబోటివారికి ఎలా తెలుస్తాయి. లోకంలో బ్రతుకు సంతోషంగా గడవడమే గగనమన్పిస్తుదని అంటారు. ఇకపై మా జీవితాలు ఎలా ఉంటాయో అర్థంకాక మేము నిరంతరం ప్రయాసపడుతుంటే.. 'పోయిన' వారు ఎక్కడికి పోయారన్న విషయాన్ని గూర్చి ఆలోచించే తీరికెక్కడని అంటుంటారు. లోకంలో ఆస్తులు, అంతస్తులు, పేరు ప్రతిష్ఠలు పొంది చని 'పోయిన'వారిని గూర్చి మరెక్కువ చర్చలు జరుగుతుంటాయి. సంవత్సరానికోసారి చనిపోయినవారిని గుర్తుచేసుకుంటూ జయంతి వర్ధంతులు జరుపుట చూస్తున్నాం. ఇది లోక రివాజు.

<u>ఆస్తికుల జవాబు :</u> చనిపోయినవారు చేసిన పనులను బట్టి స్వర్గానికో నరకానికో వెళ్తారు. వారి క్రియలే ఆ సంగతి తేలుస్తాయంటారు. ఎవరైనా వారి కుటుంబీకులకు ఏం చేసారో ముఖ్యం కాదు గాని వారు సమాజానికి ఎంత మేలు చేసారోనన్నదే ప్రాముఖ్యం. ఇది అత్యధికుల వాదన. చనిపోయినవారు చేసిన పాపపుణ్యాలే నిర్ణయిస్తాయి వారు చేరేది స్వర్గమా లేక నరకమాయని. ఇక నాస్తికుల వాదనలెలా ఉంటాయో చూద్దాం..

<u>నాస్తికుల జవాబు :</u> స్వర్గమూ లేదు, నరకమూ లేదు. దేవుడూ లేడు, దెయ్యమూ లేదు. అంతా వారి భ్రమ అని ఆస్తికులను విమర్శిస్తారు. మనిషి చనిపోయిన తర్వాత ఎక్కడికీ వెళ్లడు. మట్టిలో కలిసిపోతాడు. అంతకన్నా ఇంకేం ఉండదంటారు. ఒకవేళ ఆస్తికులు అన్నదే నిజమైతే, చనిపోయిన తర్వాత నరకానికో స్వర్గానికో వెళ్లినట్లయితే, భూమ్మీద మొదటి మానవుడి నుండి ఇప్పటివరకు చనిపోయినవారితో అవి హౌస్‌ఫుల్ అయిపోవాలి! సినిమా హౌస్‌ఫుల్ అయిపోతే తిరిగి ఇంటికి వెళ్లిపోయినట్లు నరకమో లేక స్వర్గమో హౌస్‌ఫుల్ అయిపోతే చనిపోయినవారు తిరిగి భూమ్మీదకు వచ్చేయాలిగదా? కాని ఇప్పటివరకు అటువంటిది జరగలేదు. కాని చనిపోయినవారి కుటుంబీకులు 'సర్గస్తులైరి' అని ప్రచారం చేస్తారు. వీరేదో వారిని స్వర్గంలో చూసినట్లు. ఇటువంటివి ఎప్పటినుండో ఆచారంగా వచ్చి నేటికీ కొనసాగుతున్నాయి. అంతే గాని స్వర్గమూ లేదు. నరకమూ లేదు. మనిషి చనిపోయిన తర్వాత ఈ మట్టిలో కలిసి పోవాల్సిందే లేక కాల్చబడాల్సిందే. ఇదీ నాస్తికుల వాదన.

<u>ఇక మన వాదన :</u> ఎవరు చెప్పినది వారికి నిజమన్పించొచ్చు. కాని అవే సరైన జవాబులంటే క్రైస్తవులమైన మనం నమ్మలేం. వారు వారి వాదనలు చెప్పారే గాని విషయం అసంపూర్తిగానే ఉందని క్రైస్తవులకన్పిస్తుంది. ఎవరేంచెప్పినా, చెప్పకున్నా దానికి సరైన జవాబు బైబిల్లో దేవుడు చెప్పారు. ఆ సంగతి మనం బైబిల్లో వాక్యరూపాన చూడగలం. మన జీవితాలకు వాక్యమైన యేసుక్రీస్తే మార్గదర్శి. మనుష్యులు వారికి తోచింది చెప్తారు. గాని దేవుడు యథార్థం చెబుతారు.

నేడు లోకం ఎరిగిన ఎన్నో సంగతులను ముందుగానే బైబిల్‌నందు వ్రాయించిన దేవుని కలిగియున్నాం. ఇక వివరణలోకి వెళ్దాం...

ఈ సృష్టిలో ఉన్న ప్రతి వస్తువూ దానంతటదే కలుగలేదన్నది వాస్తవం. ఇది తప్పనుటకు ఎవరూ ముందుకురారు. ప్రతి దానికి ఒక క్రమపద్ధతి ఉందని, దిశానిర్దేశాలు ఉన్నాయని సృష్టిని చూస్తే అర్థమౌతుంది. కాబట్టే శాస్త్రవేత్తలు, నాస్తికులు ఈ సృష్టిని గూర్చి కచ్చితమైన లెక్కలు కట్టగలుతున్నారు. సృష్టిలో జరిగే మార్పులను గ్రహించగలుగుతున్నారు. ఏదో తెలియని శక్తి ఈ సృష్టిని కచ్చితమైన పద్ధతిన నడిపిస్తుందని ఒప్పుకున్నవారూ ఉన్నారు. ఆ శక్తినే ఆస్తికులు దేవుడు అని అంటున్నారు. ఇక బైబిల్లోనైతే మరింత దృఢంగా దేవుడు ఈ సృష్టిని చేసారని వ్రాయించారు. క్రైస్తవులమైన మనం దానిని నమ్ముతున్నాం.

దేవుడు ఏ విషయాన్నైనా చాలా సుళువుగా ఒక్కమాటలోనే చెబుతారు. ఆ మాటలో అనేక విషయాలు మిళితమై ఉంటాయి. అది గ్రహించి దేవుడు చెప్పిన మాటను గూర్చి ఆలోచించినట్లయితే సర్వం అవగతమౌతుంది. అదే విధంగా మరణించిన వ్యక్తి ఎక్కడకి వెళ్తున్నాడో తెలిపే దేవుని మాట...

నీవు మనుష్యులను మంటికి మార్చుచున్నావు.

నరులారా, తిరిగిరండని నీవు సెలవిచ్చుచున్నావు. ★

ఆయనే మనుష్యులను మంటికి మారుస్తున్నారని ఓ భక్తునిద్వారా దేవుడు వ్రాయించిందే పై లేఖనం. ఎందుకలా మారుస్తున్నారని ఆలోచిస్తే.... దేవుడు నరులను పిలుస్తున్నారని తెలియజేస్తుందామాటే. పిల్లలు బయటకు వెళ్లినప్పుడు తల్లిదండ్రుల ప్రేమతో ఆ పిల్లలను తొందరగా వచ్చేయండి అని అనుట మనకు తెలుసు. అలాగే దేవుడు తన ప్రేమని కన్పరచుటకు నరులను 'తిరిగి రండని' పిలుస్తున్నారు. ఆ పిలుపే మనుష్యుల మరణానికి హేతువయింది. చూచారా! దేవునికి మనుష్యులమీద ఎంత ప్రేమ ఉందో..! ఒక్క వాక్యంలో ఎంత అర్థముందో గ్రహించారుగా! ఇటువంటివి బైబిలులో అనేకం కలవు. మనిషి ఎప్పటికీ ఒంటరివాడు కాడు. మనిషికి దేవుడు ఎప్పుడూ తోడు ఉంటారు. అందుకు చేయాల్సింది ఆయన చిత్తానుసారంగా జీవించటమే. మనమంతా దైవచిత్తానుసారంగానే జీవిస్తూ దేవుని మహిమను ప్రతిబింబించేవారిగానే ఉండాలి. 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు!

బ్రదర్ వైకెయార్ బైబిలు వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'లో


అనేక క్రైస్తవ ఇండ్లు.. వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్

# క్రైస్తవులంటే?

## (సేవకులైనా / విశ్వాసులైనా ఇలా ఉండాల్సిందే!)

**ఇందు మనమున్నామా? మనల్ని మనమే పరీక్షించుకుందాం!**

- యేసుని గురించి విన్నాం.. అది మీలో చూస్తున్నాం అని ఇతరులచే అనిపించుకోవాలి
- దైవ సేవకులకు 'తగిన' గౌరవాన్ని ఇస్తూనే వారిలో తప్పులుంటే ప్రశ్నించాలి
- అడక్కమునుపే ఇచ్చే దేవున్ని కలిగున్నవారు కాబట్టి ఇతరులకు ఇవ్వాల్సిందైనా.. ఇచ్చేదైనా వారు అడక్కమునుపే ఇవ్వాలి
- మోసం చేయరు.. మోసగింపబడరు.. అట్టి వాటిని దరిచేరనీయరు
- ఉన్నంతలోనే సంతోషిస్తూ అందుకు దేవుని స్తుతిస్తూ నిర్భీతిగా బతుకుతారు
- విశ్వాసులు ఇచ్చినదాంతో తమ కొరకు ఆస్తులను కొనరు. అలా కొంటూ అవన్నీ దేవుని సేవకోసమే అన్న భ్రమను కల్పించరు
- కుటుంబాన్ని వాక్యంలో పెంచుతారు.. వాక్యమైన యేసుకి అప్పగించుకుంటారు. దేవుని రక్షణలో నిర్భయంగా ఉంటారు
- తన మన పక్షపాతం చూపరు. తమ వారిని ఒకలా.. విశ్వాసుల్ని ఇతరుల్ని మరోలా చూడలేరు.
- విశ్వాసుల్ని వారి పిల్లల్ని నౌకర్లలా ఉపయోగిస్తూ చర్చికి సంబంధించిన కడుగుట, కుర్చీలు వేయుట తదితర పనుల్ని చేయించుకోరు. (సేవకుల కుటుంబీకులు ఆ యా పనులు చేయుట ఎక్కడా చూడలేం?)
- తమ బూట్లు, సూట్లు, సూట్‌కేసులు విశ్వాసులచే మోయించుకోరు



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే..

'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

- లేనిపోని ఆడంబరాలకు తావియ్యరు.. తమ వారిని ఇయ్యనివ్వరు
- వాక్యపఠనం.. గ్రహింపు.. ఆచరణలోనే ఆనందిస్తారు. తమ వారికేగాక తోటి వారికీ అదే మాదిరి చూపుతారు
- అత్యాశలకు పోరు.. ఇతరుల్ని అందుకై వంచించరు
- దుర్వ్యసనాలకు, చెడుకు రానురాను దూరమౌతుంటారు.. తుదకు తమను ముందునుంచీ గమనించే వారికి ఆశ్చర్యాన్ని కలిగిస్తారు. యేసుక్రీస్తే వారిని అలా మార్చారన్న సాక్ష్యాన్ని కలిగుంటారు.
- ప్రభువునందు నిద్రించేవరకు (చనిపోయేవరకు) నమ్మకంగా ఉండేందుకే ఇష్టపడతారు. అందుకు వారికి తగు సహాయం దేవుడే చేస్తారన్న విశ్వాసం కలిగుంటారు.

ఇప్పటివరకు మీరు చదివినవన్నీ బైబిల్లోగల దేవుని మనస్సును, మన యెడల ఆయన ఉద్దేశాలను తెలిపేవే. అవునో కాదో మీరూ పరీక్షించండి. మీకు ఇంకా ఏవైనా అనిపిస్తే మాకు రాయండి. అందరి మేలుకోసం ప్రచురిస్తాం. కనీసం వాటినిబట్టియైనా మనల్ని మనమే తీర్చిదిద్దుకొనేందుకు ప్రయత్నించే అవకాశముంటుంది. అట్టివారికి దేవుడే తగువిధమైన సహాయం అందిస్తారు.. నరలోకాన మనల్ని మంచి సాక్ష్యులుగా చూపించి తుదకు పరలోకానికి మనల్ని దేవుడే చేర్చుకొంటారు. అట్టి దేవున్నే మనం కలిగున్నాం. అందుకు దేవునికి స్తోత్రము. *– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.*

# ఇవి చర్చి బిల్డింగులా! ఫంక్షన్ హాల్లా?!

- ఇష్టానుసార రేట్లతో.. బెంబేలెత్తిస్తున్న వైనం!
- సామాన్యులకు అందుబాటులోలేని ధరలు
- ఇంకా అనేక చిత్రవిచిత్ర నిబంధనలతో పాస్టర్లకు, విశ్వాసులకు చుక్కలు చూపిస్తున్న వైనం.

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ చర్చిలుగా పిలువబడుతున్న వాటిలో అత్యధికశాతం పై వాటికి సాదృశ్యంగా కనబడుతున్నాయనుట వాస్తవం. సంఘాల్లో వ్యాపారధోరణి ప్రబలిపోవుటను అనేకమంది సేవకులు, సంఘ విశ్వాసులు తప్పుపడుతున్నారు. దేవుని సేవలో అంతర్భాగమైనవిగా ఉండాల్సిన సంఘ నిర్మాణాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోవుటను చూసి పలువురు అసహ్యించుకొంటున్నారు. వాక్యంలో పట్టున్నవారు వారిని సమర్థిస్తున్నారు వ్యాపార ధోరణిలో కొట్టుమిట్టాడుతున్న చర్చిలను గురించి "సంఘాలు – వాటిరేట్లు" అని 'క్రైస్తవనాడు' పాఠకులకు తెలుపబోతోంది. అవేంటో.. వాటి రేట్లేంటో చూస్తే అన్ని సంగతులు.. అందరికీ తెలియగలవు – బ్రదర్ వైకెయార్.



నిజాల్ని నిర్భయంగా వెల్లడించే పేపరు 'క్రైస్తవనాడు' ఎడిటోరియల్స్, చాకిరేవు, దేవుని జ్ఞానం- మానవ విజ్ఞానం తదితర శీర్షికలతో వాక్యాన్ని ఉన్నదున్నట్లు తెలిపే ఒకే ఒక పేపరు 'క్రైస్తవనాడు'. 10 వసంతాలు పూర్తిచేసుకొని 11వ, సంవత్సరాన ప్రవేశించిన సందర్భాన ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు కు, వారి కుటుంబానికి మరియు వారి సిబ్బంది అందరికి మా

## అభినందనలు

బ్రదర్ ఎస్.ఆర్.కవిత, క్రీస్తు సంఘం, గాజువాక, విశాఖపట్నం.



'క్రైస్తవనాడు' పత్రిక యాజమాన్యమునకు ప్రభువైన క్రీస్తునందు శుభాభివందనములు. మమ్మును ప్రభువు ప్రేమనుబట్టి ప్రోత్సహిస్తున్న మరియు సత్య సంబంధమైన సంగతులను ఎప్పటికప్పుడు విశ్వాసులకు చేరవేస్తూ అందరి మన్ననలను పొందుతున్న ఎడిటర్ దంపతులకు శుభాకాంక్షలు. 10వ, సంవత్సరంలో నుండి 11వ, సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా దేవుని ఆశీర్వాదాలు మరింతగా పొందాలని కోరుతూ..

**సహో.డి.వి.ఎస్.ప్రకాశ్**
క్రీస్తు సంఘం, అనకాపల్లి.

Dear 'CHRISTAVANAADU' Greetings in Jesus name, Nice to see you doing Great job. Bringing good news to all christian assembly. May god use your news paper to all christians.

***Rev.Dr.Uday Roy***, Hyderabad.



7 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 నవంబర్ 2016

# పరిశుద్ధాత్మను దుఃఖపరచుట



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

రక్షింపబడిన దేవుని బిడ్డలకు తండ్రియైన దేవుని ప్రేమ, యేసుక్రీస్తు కృప పరిశుద్ధాత్మ దేవుని అన్యోన్య సహవాసము ఎల్లప్పుడు తోడుగా ఉంటాయి. యేసుక్రీస్తు పరలోకమునకు ఆరోహణమైన తరువాత మనలను దిక్కులేని అనాధలుగా విడిచిపెట్టకుండ ఆదరణకర్తయగు పరిశుద్ధాత్మ దేవుని అనుగ్రహించాడు. సత్యస్వరూపియగు ఆత్మ ఎల్లప్పుడు మనలను సర్వసత్యములోకి నడిపిస్తాడు. పరిశుద్ధాత్మ దేవుడు మనలను ప్రేమించి, ఆదరించి, ఆలోచనలిచ్చి నడిపిస్తున్నాడు. పరిశుద్ధాత్మను దు:ఖపరిస్తే నిన్ను వదిలిపోతాడు. అందుకే పరిశుద్ధాత్మను దు:ఖపరిచే ఏ పని చేయకూడదు.

పరిశుద్ధాత్మకు చిహ్నము పావురము. పావురములో ఏ చేదూ ఉండదు. విశ్వాసులు పాపము చేయకుండా ఉన్నప్పుడే పరిశుద్ధాత్మ దేవుడు మన హృదయంలో నివసిస్తాడు. నా చిన్నతనంలో మా నాన్నగారు ఓ ప్రసంగంలో ఇలా చెప్పారు. పరిశుద్ధాత్మకు రెండు రెక్కలున్నాయి. నీవు ఆహ్వానించినప్పుడు రెక్కలు కొట్టుకుంటు నీయొద్దకు వచ్చి వాలుతుంది. దు:ఖపరిస్తే నీయొద్దనుండి ఎగిరి వెళ్లిపోతుంది. కాబట్టి నీ క్రియలు ద్వారా, తలంపుల ద్వారా పరిశుద్ధాత్మను దు:ఖపరచకూడదు.

దేవుడు మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు గనుక మనలోని చెడుతనమును చూచి దు:ఖపడతాడు.

**నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయముయొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపమునొంది తన హృదయములో నొచ్చుకొనెను**

– ఆది.కాం. 6:5.

ఇశ్రాయేలు ప్రజలు దేవుడు చేసిన మేలులన్ని మరచిపోతు దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసి దేవుని దు:ఖపరిచినందున దేవుడే వారికి విరోధి అయ్యాడు.

**వారి యావద్బాధలో ఆయన బాధ నొందెను ఆయన సన్నిధి దూత వారిని రక్షించెను. ప్రేమచేతను తాలిమిచేతను వారిని విమోచించెను పూర్వదినములన్నిటను ఆయన వారిని ఎత్తుకొనుచు మోసికొనుచు వచ్చెను. అయినను వారు తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దు:ఖింపచేయగా ఆయన వారికి విరోధియాయెను తానే వారితో యుద్ధము చేసెను**

– యెషయా 63:9,10.

**అరణ్యమున వారు ఆయనమీద ఎన్నిమారులో తిరుగబడిరి. ఎడారియందు ఆయనను ఎన్నిమారులో దు:ఖపెట్టిరి. మాటిమాటికి వారు దేవుని శోధించిరి. మాటిమాటికి ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునికి సంతాపము కలిగించిరి. ఆయన బహుబలమునైనను విరోధుల చేతిలోనుండి ఆయన తమ్మును విమోచించిన దినమునైనను వారు స్మరణకు తెచ్చుకొనలేదు. ఐగుప్తులో తన సూచక్రియలను సోయను క్షేత్రమందు తన అద్భుతములను ఆయన చూపిన దినమును వారు జ్ఞప్తికి తెచ్చుకొనలేదు** – కీర్తన 78:40–43.

దేవుడు చేసిన ఉపకారములు మరిచిపోకుండా జ్ఞాపకము చేసికొని దేవుని స్తుతించాలి, అలా చేయకుంటే పరిశుద్ధాత్ముడు దు:ఖిస్తాడు.

**కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. వారైతే అంధకారమైన మనస్సుగలవారై, తమ హృదయకాఠిన్యము వలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములోనుండి వేరుపరచబడినవారై తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు. వారు సిగ్గులేనివారైయుండి నానావిధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మును తామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి. అయితే మీరు యేసుని గూర్చి విని, ఆయనయందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయనయందు ఉపదేశింపబడినవారైన యెడల, మీరాలాగు క్రీస్తును నేర్చుకున్నవారు కారు. కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోస కరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై, నీతియు యధార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను** – ఎఫెసీ 4:17–24.

విశ్వాసి అన్యజనుల వ్యర్థపు ప్రవర్తనను అనుసరిస్తే పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడతాడు. అన్యజనులకు వెలుగుగా నియమింపబడిన నీవు వారితో సహవాసము చేస్తూ వారి పద్దతులు ఆచారములు అనుసరిస్తే పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడతాడు. అంధకారములో చీకటిలో మార్గము తెలియకుండ అజ్ఞానదశలో దేవుని నుండి వేరైన అన్యజనులను విశ్వాసిగా సత్యమార్గములో నడిపించాలి గాని వారిని అనుసరించకూడదు. నీలోనున్న వెలుగు, విశ్వాసము వారికి అంటుకోవాలి. నీవు వారిని రక్షణమార్గములో నడిపించాలి. ఆ శక్తి నీకు లేకుండ వారితో సహవాసము చేసి వారి పద్ధతులు ఆచరిస్తూ, విగ్రహారాధన జరిగిస్తే పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడతాడు. జీవముగల దేవుని విడచి మంత్రతంత్రములను ఆశ్రయించావంటే పరిశుద్ధాత్ముడు దు:ఖపడతాడు. అపవిత్రమైనదానిని జరిగిస్తూ మిమ్మును మీరు కాముకత్వమునకు అప్పగించుకుంటే పరిశుద్ధాత్ముడు దు:ఖపడతాడు. కాబట్టి మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీణ స్వభావమును విడిచిపెట్టి యేసు రక్తములో కడుగబడి పరిశుద్ధపరచబడాలి. నీతియు యధార్థమైన భక్తియు కలిగినవారై నవీన స్వభావము ధరించుకోవాలి. ఎవడైనను క్రీస్తుయేసునందున్న యెడల వాడు నూతన సృష్టిగా మార్చబడతాడు. మనము ఏదైనా వస్తువు కొనేముందు ఐ.ఎస్.ఐ. ముద్ర ఉందా, లేదా అని చూస్తాము. అలాగుననే విశ్వాసులు పరిశుద్ధాత్మయందు ముద్రింపబడాలి.

**మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తికలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు**

– ఎఫెసీ 1:13,14.

విమోచన దినమువరకు మన స్వాస్థ్యమునకు పరిశుద్ధాత్ముడు సంచకరువుగా ఉండి మనలను సురక్షితముగా కాపాడుతున్నాడు. కాబట్టి అన్యజనుల వ్యర్థ ప్రవర్తనను అనుసరించి పరిశుద్ధాత్మను దు:ఖపరచకూడదు. పరిశుద్ధాత్మను ఆర్పవద్దు.

**ఆత్మను ఆర్పకుడి** – 1 థెస్సలోని. 5:19

పరిశుద్ధాత్ముడు అగ్నితో పోల్చబడ్డాడు. పరిశుద్ధాత్మ అగ్నిని ఆర్పకూడదు మనము దేవునికి విరోధమైనపనులు చేస్తు పాపము చేసినప్పుడు పరిశుద్ధాత్మ అగ్ని నీలో ఆరిపోతుంది. పరిశుద్ధాత్ముడు మనలో ప్రజ్వలించాలి గాని ఆరిపోకూడదు. అవిధేయులమై దేవుని మాట వినకపోతే, పరిశుద్ధాత్ముడు నీలోనుండి వెళ్లిపోతాడు. విధేయులైనవారే పరిశుద్ధాత్మ శక్తిని పొందుతారు. కాబట్టి దేవుని మాటకు విధేయులము కావాలి. మన తలంపులు క్రియలు పరిశుద్ధముగా దేవుని చిత్తానుసారముగా నున్నప్పుడు పరిశుద్ధాత్ముడు నీలో ప్రజ్వలిస్తాడు. అందుకే అపొ.పౌలు ఆత్మను ఆర్పకుడి అంటూ హెచ్చరిస్తున్నాడు. పరిశుద్ధాత్మను కోల్పోతే అంతకన్న దౌర్భాగ్యపు స్థితి నీకుండదు. అందుకే దావీదు భక్తుడు నీ పరిశుద్ధాత్మను నాయొద్దనుండి తీసివేయకుమని ప్రార్థిస్తున్నాడు.

నీ సన్నిధిలోనుండి నన్ను త్రోసివేయకుము నీ పరిశుద్ధాత్మను నాయొద్దనుండి తీసివేయకుము

– కీర్తన 51:11

యేసుప్రభువే పాపులతో, సుంకరులతో కలిసి సాంగత్యము చేసాడు. నేను చేస్తే ఏమౌతుందని అనుకోకు. పాపులతో సహవాసము చేసాడు ఎందుకంటే వారిని రక్షించి పరిశుద్ధ మార్గములోకి తీసుకొని రావడానికే. పాపులను ప్రేమించాడు, రక్షించాడు గాని ఆయనలో ఏ పాపము లేదు. కాబట్టి నీవు పాపులను రక్షణమార్గములోకి నడిపించాలి గాని వారి పాపములలో నీవు పాలివాడవు కాకూడదు. పరిశుద్ధాత్మను దు:ఖపరచకూడదు.

**మనము ఒకరికొకరము అవయములై యున్నాము. గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాట్లాడవలెను** – ఎఫెసి 4:25

విశ్వాసి అబద్ధమాడితే పరిశుద్ధాత్ముడు దు:ఖపడతాడు. అబద్ధికుడు, అబద్ధములకు జనకుడు సాతానుడు. అబద్ధమాడుట సాతాను స్వభావము. సత్యవంతుడైన దేవుని పిల్లలముగా సత్యమే పలకాలి. సత్యస్వరూపి అయిన ఆత్మ నిన్ను సర్వసత్యములోనికి నడిపిస్తాడు. నీ పొరుగువానితో నీవు సత్యము మాటలాడినప్పుడు పరిశుద్ధాత్ముడు నీయందు ఆనందిస్తాడు.

**కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి**

– ఎఫెసి 4:26,27.

విశ్వాసి కోపపడకూడదు. నీవు ఒకవేళ ఏదైన కార్యము జరుగడానికి కోపగించినా, ఆ కోపము నీలో నిలిచియుండకూడదు. యేసుప్రభువు కూడ మందిరములో క్రయవిక్రయములు జరుగుట చూచి కోపగించాడు గాని వెంటనే కనికరపడి దేవాలయములోనున్న కుంటివారిని గ్రుడ్డివారిని ముట్టి బాగుచేసాడు. దేవుని కోపము నిమిషమాత్రము దయ ఆయుష్కాలమంతా ఉంటుంది. నీవు కూడా ఇలాగే ఉండాలి. నీలో కోపము, ద్వేషముంటే పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడతాడు. పరిశుద్ధ హృదయంలోనే పరిశుద్ధాత్ముడు ఉంటాడు. పాపముతో నిండిన అపవిత్రమైన హృదయంలో ఆయన నివసింపడు. కాబట్టి విశ్వాసి పావురమువలె సున్నితమైన మనస్తత్వము కలిగియుండాలి. పరిశుద్ధమైన ప్రవర్తన కలిగియుండాలి.

**దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగు నిమిత్తము తన చేతులతో మంచిపని చేయుచు కష్టపడవలెను**

– ఎఫెసీ 4:28.

విశ్వాసి కష్టపడి పనిచేయాలి. దేవుడు నీచేతుల కష్టార్జితమును ఆశీర్వదిస్తాడు. దొంగతనము చేయడము, పరుల సొమ్మునాశించము చేస్తే పరిశుద్ధాత్ముడు దు:ఖిస్తాడు.

**వినువారికి మేలుకలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీ నోట రానీయ్యకుడి**

– ఎఫెసీ 4:29.

మీనోటి మాటలు మృధువుగా కృపాసహితముగా ఉండి వినువారికి క్షేమాభివృద్ధి కలుగజేయాలి. నీ మాటల ద్వారా ఇతరులు ఆదరింపబడాలి. ధైర్యము పొందాలి. విశ్వాసినోట బూతులు, చెడ్డమాటలు మానుకోవాలి. నీ నోరు, నాలుక అపవిత్రమైతే పరిశుద్ధాత్ముడు నీలో నివసింపడు.

**కృతజ్ఞతావచనమే మీరుచ్చరింపవలెను గాని మీరు బూతులైనను, పోకిరి మాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింపకూడదు; ఇవి మీకు తగవు** – ఎఫెసీ 5:4.

విశ్వాసులు పోకిరిమాటలతో, సరసోక్తులతో సమయము వ్యర్థము చేయకూడదు. కొందరు జోక్స్ అని చెప్పి పెద్దగా నవ్వుతుంటారు. సంతోషించుటలో తప్పు లేదు గాని వ్యర్థమైనవాటియందు ఆనందించక దేవునియందు ఆనందించాలి. ఎల్లప్పుడు కృతజ్ఞతా వచనమే నీ నోటినుండి రావాలి. బూతులు, పోకిరి మాటలు, సరసోక్తులు మాట్లాడితే పరిశుద్ధాత్ముడు దు:ఖపడి నిన్ను విడిచిపోతాడు.

**దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకుడి; విమోచన దినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడి యున్నారు. సమస్తమైన ద్వేషము, కోపము, క్రోదము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి** – ఎఫెసీ 4:30,31.

ద్వేషము, కోపము, క్రోదము, అల్లరి, సకలమైన దుష్టత్వమును విశ్వాసులు విసర్జించాలి. ఇవి నీలో ఉంటే నీ దేహమును పాడుచేస్తాయి. నీవు ఏదేనా అనారోగ్యమునకులోనై వైద్యుల దగ్గరకు వెళితే నీకు ఏదైనా మానసికమైన ఒత్తిడి లేదా ఎవరితోనైన శత్రుత్వము ఉందా? అని ప్రశ్నిస్తారు. దేహము దేవుని ఆలయం, జీవముగల దేవుడు మనమధ్యలో సంచరిస్తున్నాడు. మనము పరిశుద్ధాత్ముడు నివసించే ఆలయమైయున్నాము. మంటి ఘటమైన మన దేహములో పరిశుద్ధాత్మ అనే మహిమైశ్వర్యమును నింపాడు. అందుకే దావీదు భక్తుడు పరిశుద్ధాత్మను నాయొద్దనుండి తీసివేయకుమని అంటున్నాడు. రాజ్యము, కిరీటము, సింహాసనము పోయినను పరిశుద్ధాత్మను తీసివేయకుమని అంటున్నాడు. పరిశుద్ధాత్ముడు నిన్ను విడిచిపోతే అంతకుమించిన నష్టము నీకు లేదు. అందుకే పరిశుద్ధాత్మను దు:ఖపరచేవన్నిటిని తొలగించుకోవాలి.

**ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకనినొకరు క్షమించుడి** – ఎఫెసీ 4:32.

మనము ఒకరినొకరము వెంటవెంటనే క్షమించుకోవాలి. మనము చేసిన పాపములన్ని దేవుడు లెక్కపెట్టి నిలదీసి అడిగితే మనము దేవుని సన్నిధిలో నిలువలేము. దేవుడు మన అపరాధములను క్షమించిన ప్రకారము మనముకూడ ఇతరులను క్షమించాలి. కోపము, ద్వేషము కలిగియుండవద్దు. నీవు ఇతరులను క్షమించకుండ అంతరంగములో పగ, ద్వేషము పెట్టుకుంటే పరిశుద్ధాత్ముడు దు:ఖిస్తాడు; చిన్నబిడ్డవంటి నిర్మలమైన మనస్సు కలిగి ఒకరియెడల ఒకరు దయగలిగి కరుణా హృదయులై యుండాలి.

**మీలో జారత్వమేగాని, ఏ విధమైన అపవిత్రతయే గాని, లోభత్వమే గాని, వీటి పేరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది** – ఎఫెసీ 5:3.

విశ్వాసికి ఏవి తగినవి? తగనివి ఏమిటో పరిశుద్ధ గ్రంథము స్పష్టముగా తెలియజేస్తుంది. కాబట్టి పరిశుద్ధతకు తగినట్లుగా జీవించాలి. జారత్వము, అపవిత్రత, లోభత్వమును తొలగించుకోవాలి. ఇట్టి అపవిత్రత నీలో ఉంటే పరిశుద్ధాత్ముడు నీలో నివసించడు. దు:ఖపడి నిన్ను విడిచిపోతాడు.

వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను దేవుని రాజ్యమునకు హక్కుదారులు కారు. ఇట్టివారిలో పరిశుద్ధాత్ముడు నివసింపడు.

పరిశుద్ధాత్మను దు:ఖపరిస్తే నీకు ఎన్నో నష్టములు సంభవిస్తాయి. పరిశుద్ధాత్ముడు దు:ఖపడి నిన్ను విడిచిపోతే దేవునితో ఉన్న సంబంధమును కోల్పోయి ఒంటరివై పోతావు. రక్షణ నిశ్చయతను కోల్పోతావు. దేవుని వాక్యము మీద ఆసక్తి కోల్పోతావు. దేవుని వాక్యము చదవాలనిపించదు; వినబుద్ధికాదు. జబ్బుకలిగితే ఆహారం ఎలాగు రుచించదో అలాగే పరిశుద్ధాత్ముడు నీలో లేకుంటే వాక్యముపట్ల ఆసక్తి ఉండదు. సమస్యలలో నిలిచే శక్తి నీకుండదు; గుండె కొట్టుకొని తల బాధుకొని ఏడుస్తారు. అందుకే పరిశుద్ధాత్మను దు:ఖపరచకూడదు. పరిశుద్ధాత్మ శక్తి నీలో ఉంటే సమస్యలు, శ్రమలు సహించి వాటిని జయిస్తావు. పదివేల మంది నీమీదకు దండెత్తి వచ్చినా నీవు ధైర్యముగా ఉంటావు. పరిశుద్ధాత్ముడు నీలో లేకుంటే ఆత్మఫలములు ఫలించలేవు. లోకము నీలో పరిశుద్ధాత్మ ఫలములు చూడలేదు. ఏది సరియైనది, ఏది తప్పు అని తెలుసుకొనే విచక్షణశక్తిని కోల్పోతావు. పరిశుద్ధాత్మ సహవాసం లేకుంటే నీముందున్న మార్గము నీకు సరియైనదిగా కనబడుతుంది గాని అది చివరకు నీ మరణమునకు దారితీస్తుంది. కాబట్టి పరిశుద్ధాత్మను దు:ఖపరచకుండ పరిశుద్ధాత్మకు విరోధముగా ఏ పాపము చేయకుండ మన ప్రవర్తన జాగ్రత్తగా కాపాడుకోవాలి.

విశాఖపట్నం

# బిషప్ గా అభిషేకించబడిన రెవ డా.యెహోషువా (జాషువా)

● హైద్రాబాద్ దీప్తి శ్రీ నగర్‌లో నివాసం ఉంటూ దేశవిదేశాల్లో విస్తారంగా వాడబడుతున్న పాస్టర్ యెహోషువా (జాషువా) సేవలు దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికల్లో ఉన్నారు.

● అందుకు తగ్గట్లుగానే దేశంలో ముఖ్యమైన నగరాలతోబాటు విదేశాల్లోను తమ సంస్థయైన 'జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్' తరపున సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నారు.

● 'రియో హార్వెస్టర్స్ బైబిల్ స్కూల్' తరపున ప్రతి ప్రాంతంలోను పాస్టర్ యెహోషువా దంపతులు తరగతులు నిర్వహిస్తుంటారు.. తద్వారా సేవకులను బలపరుస్తుంటారు.

● వారి పరిచర్యల్లో భాగంగానే వెనుకబడిన, అభివృద్ధిచెందిన ప్రాంతాల్లోనూ సెమినార్లు, సువార్త సభలు నిర్వహిస్తుంటారు.

జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ తరపున చేస్తున్న సేవల్లో భాగంగానే అక్టోబర్ నెల 18,19 తేదీల్లో విశాఖలో సెమినార్ నిర్వహించారు. ఆ సెమినార్‌లో పాస్టర్ బెర్రీ డాం బాజా, పాస్టర్ వాట్సన్ చిటాటేలతోబాటు పాస్టర్ యెహోషువా కూడా వాక్యమందించారు. ఆ తదుపరి విశాఖ జిల్లా చోడవరంలో 20-22 తేదీల్లో సువార్త సభలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంలోనే ఆయన సేవలను కొనియాడుతూ వారిని బిషప్ గా అభిషేకించారు. విశాఖ ప్రముఖుల్లో కొందరు పాస్టర్ యెహోషువా దంపతులను సత్కరించారు. పాల్గొన్నవారిలో పాస్టర్ యెహోషువాను బిషప్‌గా అభిషేకించిన బిషప్ ఎల్.సామ్యూల్‌తోబాటు రెవ.విల్సన్, రెవ.జార్జిబాబు, రెవ.ప్రభాకర్ (భీమిలి), మధురవాడ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.వై.బాలరాజు తదితరులున్నారు. అందుకు సంబంధించిన చిత్రమాళికలే ఇవి...


బిషప్ యెహోషువా


పాస్టర్ యెహోషువాను బిషప్‌గా అభిషేకిస్తున్న విశాఖ సేవకులు

పాస్టర్ గా లక్షలాదిమందికి పరిచయమైన యెహోషువా గారు బిషప్‌గా విదేశాల్లో ఏనాడో అభిషేకించబడినవారే! అయినా, తానెరిగిన తనవారిచే బిషప్‌గా అభిషేకం పొందుట ఎన్నదగిందిగా మాకనిపిస్తోందన్న సాక్ష్యాన్ని తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన కాపర్లేగాక భారతదేశంలో ప్రముఖ పట్టణాల్లో ఆయన సేవను ఎరిగినవారుకూడా ఇస్తున్నారు.


బిషప్ యెహోషువా దంపతులకు సన్మానం


విదేశీ మిషనరీలతో...


చోడవరం సువార్త సభల్లో పాల్గొన్న ప్రజలు

త్వరలో ప్రారంభం!

## ప్రథమ నుంచి పరిపూర్ణ చికిత్స అందించే వైద్యాలయం

# ప్రథమ హాస్పిటల్


యాజమాన్యానికి సంబంధించిన డా.విశ్వేశ్వర రావు, అవినాష్ మరియు క్రైస్తవనాయకులు ప్రీతం లూక్





**విశాఖపట్నం :** కార్పొరేట్ హాస్పిటల్స్ అనేకం నిర్మాణంగావించబడుతోన్న విశాఖలో 'ప్రథమ హాస్పిటల్' తలామాణికం కావాలని విశాఖ క్రైస్తవులు భావిస్తున్నారు. అందుక్కారణం- హాస్పిటల్ ప్రారంభానికి ముందే విశాఖలోనున్న పాస్టర్లను, విశ్వాసులను ఆహ్వానించి, రాయితీలు ప్రకటించిన యాజమాన్యం యొక్క వైఖరే! ఇప్పటి వరకు తమయెడల ఇలాంటి ఆరోగ్యభరోసాను ఇవ్వలేదని, గుర్తింపు కార్డులిచ్చి తద్వారా చికిత్సలో డిస్కౌంట్ పొందే సౌలభ్యాన్ని ప్రథమ హాస్పిటల్‌వారు కల్పించుటనుబట్టి పాస్టర్లు, విశ్వాసులు దేవుని స్తుతించారు. హాస్పిటల్ ప్రారంభానికి ముందే ఓ ప్రార్థనాకూటమిలాంటిది ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని గురించి ఎల్లప్పుడు తమ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటామని పాస్లర్లు సంతోషంగా తెలిపారు.

విశాఖలో ఇప్పటికే ఎన్నో కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రారంభమైనా.. ప్రథమ హాస్పిటల్ వారు గుర్తించినట్లు క్రైస్తవులను వారెవరూ గుర్తించలేదన్నారు. నాటి ప్రార్థనా కూటమిలో హాస్పిటల్ యాజమాన్యం తరపున డా.విశ్వేశ్వర రావు, అవినాష్ లు మాట్లాడుతూ తమ హాస్పిటల్ సేవలను జిల్లాలు దాటి ప్రజలు గుర్తించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. హాస్పిటల్ అందించనున్న రకరకాల పథకాలను గురించి అందరికీ వివరించారు. క్రైస్తవులకు వైద్యంలో రాయితీ కల్పించేందుకు బహుముఖ కృషి సల్పిన సెయింట్ లూక్స్ విద్యాసంస్థల అధినేత ప్రీతం లూక్ మరియు వారి కుమారులను క్రైస్తవులతోబాటు హాస్పిటల్ యాజమాన్యం అభినందించింది. ఏ విధంగానైనా క్రైస్తవులకు మేలు జరగాలని నిరంతరం ఆకాంక్షించే ప్రీతం లూక్ కుటుంబీకుల మనసును బట్టి పాస్టర్లు, విశ్వాసులు దేవుని స్తుతించారు. రాబోవు రోజుల్లో ప్రథమ హాస్పిటల్ పరిచర్యలు విస్తరించబడాలనీ దేవుని ప్రార్థించారు.. యాజమాన్యం వారు ఏర్పాటుచేసిన ప్రేమవిందులో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని క్రైస్తవుల తరపున బ్రదర్ ప్రేమ్ కుమార్ పర్యవేక్షించారు.


పాస్టర్ పరమానందం

## బెతెస్థ మినిస్ట్రీస్ వారి..

# విమోచన పండుగలు

**అక్టోబర్, విశాఖపట్నం :** పాస్టర్ పరమానందం ప్రతీయేటా తమ మినిస్ట్రీ తరపున విమోచన పండుగలు నిర్వహిస్తుంటారు. షాదీఖానా కళ్యాణమండపంలో జరిగిన ఈ సభల్లో పాస్టర్ పరమానందంతోబాటు వారి కుమారులు డా.ఎలీషా ఆనంద్, డా.శామ్ ఆనంద్ లు వాక్యమందించారు. వారి మినిస్ట్రీకి సంబంధించి ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా ప్రాంతాలనుంచి ఎందరో సేవకులు, విశ్వాసులు హాజరయ్యారు. కూటమి చివరిదినాన ఎప్పటిలానే విశ్వాసులను బాప్తిస్మాలకు సిద్ధపరిచి బాప్తిస్మాలు ఇచ్చారు. బాప్తిస్మాలిచ్చుటలో ప్రతీయేటా సంఖ్య పెరుగుతూనే వస్తుంది. సభలు జరిగిన వెంటనే అంతమంది విశ్వాసులు బాప్తిస్మాలు తీసుకున్న వైనం మరెక్కడా చూడలేం అన్న సాక్ష్యం వారి సేవను గురించి వినబడుతోంది. సభలు జరిగినన్నాళ్లూ అందరికీ అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేట్లు పాస్టర్ పరమానందం కుటుంబీకులు తగు జాగ్రత్త వహిస్తూ పర్యవేక్షిస్తుంటారు. అందుకు సంబంధించినవే ఈ చిత్రమాళికలు..


డా.ఎలీషా ఆనంద్


డా.శామ్ ఆనంద్





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.